జన్మదినం సందర్భంగా 62వ సారి రక్తదానం చేసిన ఫౌండేషన్ ఛైర్మన్

YASHODA HOSPITALS

GIVE BLOOD, GIVE PLASMA,
SHARE LIFE, SHARE OFTEN

1 blood donation can save up to 3 lives

Voluntary Blood Donor
CERTIFICATE OF APPRECIATION

We appreciate that Mr / Ms V.V Lakshmi Narayana

has donated his / her blood in saving a life

Blood Group: A Rh Type: +ve (positive) Donor ID: FB-1185

Date: 03/4/2026 ature of Medical Officer

Join for Development

News Update **April 2026**

పుట్టినరోజు

Join for Development
Bringing like minded together.!

తన జన్మదినం సందర్భంగా
62వ సారి
యశోద హాస్పిటల్ నందు
రక్తదానం చేసిన
ఫౌండేషన్ ఛైర్మన్
శ్రీ వి.వి. లక్ష్మీనారాయణగారు

పుట్టినరోజు

ఫౌండేషన్ ఛైర్మన్
శ్రీ వి.వి. లక్ష్మీనారాయణగారి
జన్మదినం సందర్భంగా
పిల్లలతో మొక్కలు నాటించిన ఫౌండేషన్ సభ్యులు

శబల కార్యక్రమం

శబల కార్యక్రమంలో పాల్గొన్న జేడీ గ్రూప్ సభ్యులు

01-04-2026
శబల భోజన పండుగలు
(గో ఆధారిత సాంప్రదాయ సహజ ఆహార మహోత్సవం)

ఏప్రిల్ 1 నుండి 5 వరకు సింహాచలం దేవస్థానం గోశాల, కృష్ణాపురం, సింహాచలం, విశాఖపట్నం నందు జరిగిన శబల కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు పూర్తిగా 5 రోజులు పాల్గొని సేవలు అందాంరు.

ముఖ్య కార్యక్రమాలు:
- వక్తల ప్రసంగాలు
- సహజ రైతుల పరిచయం
- వ్యవసాయ స్టాల్స్ సందర్శన
- సాంప్రదాయ గో ఆధారిత భోజనం

శబల కార్యక్రమం

02-04-2026
విశాఖపట్నం లో జరిగిన
శబల భోజన కార్యక్రమంలో
రెండవ రోజు జేడీ ఫౌండేషన్
విశాఖపట్నం సభ్యుల సేవలు

శబల కార్యక్రమం

03-04-2026: విశాఖపట్నం లో జరిగిన శబల భోజన కార్యక్రమంలో మూడవ రోజు జేడీ ఫౌండేషన్ విశాఖపట్నం సభ్యుల సేవలు

శబల కార్యక్రమం

04-04-2026

విశాఖపట్నం లో జరిగిన
శబల భోజన కార్యక్రమంలో
నాల్గవ రోజు జేడీ ఫౌండేషన్
విశాఖపట్నం సభ్యుల సేవలు

శబల కార్యక్రమం

05-04-2a026: విశాఖపట్నం లో జరిగిన శబల భోజన కార్యక్రమంలో ఐదవ రోజు జేడీ ఫౌండేషన్ విశాఖపట్నం సభ్యుల సేవలు

శబల కార్యక్రమం

శబల ముగింపు కార్యక్రమం

05-04-2026: ఈ నెల ఒకటవ తేదీ నుండి ఐదవ తేదీ వరకూ శ్రీ సింహాచల గోశాలలో సేవ్ సంస్థ అధినేత శ్రీ విజయ రామ్ గారి పర్యవేక్షణలో పర్యావరణ హితంగా జరిగిన శబల భోజన పండుగలో సుమారు 40,000 వేల మందికి వండి వడ్డించడంలో జేడీ ఫౌండేషన్ సభ్యుల కృషి చాలా అమోఘం. దేశీ వరి వంగడాలైన నవారా, కాళాబట్టి, బహురూపి, తులసీ బసు, మైసూర్ మళల్లిగ, తదితర ఆర్గానిక్ బియ్యంతో, ఇత్తడి పాత్రలలో వంటలు చేసి, భోజన కార్యక్రమం మొత్తం స్టీల్ కంచాలు, గ్లాసులు వాడి, ఎవరి కంచం, గ్లాసు వారే కడుక్కునే విధానంతో ప్రకృతి ఆధారంతో పండించే పంటలు తినే విధంగా విశాఖ ప్రజలకు ఈ శబల భోజన కార్యక్రమంలో ఎంతో ఉపయోగంగా భావించి జేడీ ఫౌండేషన్ విశాఖపట్నం సభ్యులు పాల్గొనడం జరిగింది. గతంలో సిబిఐ మాజీ జేడీ శ్రీ వి వి లక్ష్మీనారాయణ గారు కూడా సేంద్రీయ వ్యవసాయం చేసి దేశీయ పంటలైన కుజుపటాలియా, రత్నచోడి, కాళాబట్టి, తదితర రకాలను పండించడం విదితమే. ఈ కార్యక్రమంలో ఐదు రోజులూ పాల్గొనేందుకు అవకాశం కల్పించిన ఆకుల చలపతిరావు గార్కి, సత్యనారాయణ గార్కి, దాట్ల వర్మ గార్కి, రత్నం గార్కి,మరియు ఇతర సభ్యులతో పాటు జేడీ గ్రూప్ సభ్యుల అందరికీ ధన్యవాదాలు

శబల కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన వేల సంవత్సరాల క్రితం పూర్వీకులు వాడిన తాబేటి కాయ (అప్పటి వాటర్ బాటిల్) చూడచ్చు.

పర్యావరణం

జేడీ ఫౌండేషన్ విశాఖపట్నం కన్వీనర్ శ్రీ రామకృష్ణ గారి గృహం దర్శించిన జీవీఎంసీ అధికారులు

07-04-2026: ఈ రోజు 89వ వార్డు పర్యటనలో భాగంగా జీవీఎంసీ అధికారులు అడిషనల్ కమిషనర్ శ్రీ నల్లనయ్య గారు, ఎ ఎం హెచ్ ఓ. కృష్ణంరాజు గారు, వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ ఏం రామకృష్ణ గారు, మరియు సచివాలయ సిబ్బంది జేడీ ఫౌండేషన్ విశాఖపట్నం కన్వీనర్ శ్రీ రామకృష్ణ గారి స్వగృహంకు రావడం జరిగింది. ముఖ్యంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కొరకు ఫౌండేషన్ చేస్తున్న యాక్టివిటీస్ ను చూపించడం జరిగింది. ఈ సందర్భంలో కృష్ణయ్యగారి మిద్దితోటలో మొక్కలను పరిశీలించి, కంపోస్టు తయారు చేయు విధానము ఇంకుడు గుంతను, ఫౌండేషన్ చేసిన వెస్ట్ టూ వండర్ (ఎకో బ్రిక్స్ తో) తో చేసిన పోడియం, స్టూల్, ఇటీవల పెన్ డ్రాప్ బాక్స్ ద్వారా సేకరించిన పెన్నులు పరిశీలించడం జరిగింది.

పర్యావరణం

ఆదిత్య డిగ్రీ కాలేజికి పెన్ డ్రాప్ బాక్స్ లు అందజేసిన జేడీ ఫౌండేషన్

09-04-2026: ఈ రోజు గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కాలేజీ లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో Stop Landfill Drop Used Pens Hear పెన్ డ్రాప్ బాక్స్ లు అందజేయడం జరిగింది. వాడేసిన పెన్నులను బహిరంగ ప్రదేశాలలో పడవేయడం వలన పర్యావరణానికి మానవాళి మనుగడకు తీవ్రంగా విఘాతం కలిగే అవకాశం ఉన్నందున వాటిని ఒక డబ్బాలో వేసి నిండిన తరువాత ఫౌండేషన్ సభ్యులు సేకరించి జీవీఎంసీ వారికి అందజేయడం జరుగును. ఇంతవరకూ 22 స్కూల్స్ ఈకార్యక్రమం నిర్వహించి సుమారు 50 కేజీల పెన్నులు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎన్ హరి సతీష్ కుమార్, మేనేజ్మెంట్ HOD శ్రీమతి సంధ్యా రాణి మరియు జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణం

స్వచ్ భారత్ మరియు జలమే జీవం కార్యక్రమం

12-04-2026: కొండ పైనుండి వాన నీరు క్రింద నున్న స్ట్రించ్ లోనికి వచ్చే విధంగా దారి చేసిన ఫౌండేషన్ సభ్యులు. జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీబీఐ మాజీ జేడీ శ్రీ వి వి లక్ష్మీనారాయణ గారు సూచనతో గోపాలపట్నం సింహాచలం రోడ్డు పవన్ రెసిడెన్సిసి ఎదురుగా ఉన్న కొండవద్ద స్వచ్ భారత్ నిర్వహించి అనంతరం "వర్షపు నీటిని ఒడిసి పడదాం భూగర్భ జలాలను పెంపొందిద్దాం!" అనేనినాదంతో ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "జలమే జీవం" కార్యక్రమం నేపద్యంలో ఆయా ప్రాంతాన్నీ మెగా Rain Water Harvesting Pit గా తయారు చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో కొంతకాలం క్రితం కొండ దిగువన రక్షణ గోడ నిర్మాణం దేవస్థానం వారు నిర్మించి ఉన్నారు. ఈ రోజు రక్షణ గోడకు కొండకూ మధ్యలో ఉన్న ప్రాంతంలో ఉన్న ప్లాస్టిక్, గాజు వ్యర్థాలను ఏరీపేసి వర్షపు నీరు భూమిలోనికి చేరేలా రాళ్ళతో నింపడం జరిగింది. తద్వారా వాన నీటిని తక్కువ ఖర్చుతో వడిసి పట్టే విధానం అమలు చేయడం జరిగింది. పెద్ద ఎత్తున ఫౌండేషన్ సేకరించిన ప్లాస్టిక్, గాజు, వ్యర్థాలను జీవీఎంసీ వారు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు, జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణం

స్వచ్ భారత్ మరియు జలమే జీవం కార్యక్రమం

ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించిన సంఘం సభ్యులు

జలమే జీవనం

గోపాలపట్నం, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణలో భాగంగా గోపాలపట్నం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జలమే జీవనం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఇందులోభాగంగా వర్షపునీటిని ఒడిసి పడదాం.. భూగర్భ జలాలను వృద్ధి చేద్దాం నినాదంతో కొండవాలులో వర్షపు నీటిని ఒడిసిపట్టే విధానంపై అవగాహన కల్పించారు. వర్షపునీరు భూమిలోకి ఇంకుపోయేలా రాళ్లను అమర్చారు. అనంతరం ప్లాస్టిక్, గాజు వ్యర్థాలు సేకరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

భారత్ స్పందన

వర్షపు నీటిని ఒడిసి పడదాం భూగర్భ జలాలను పెంపొందిద్దాం: జేడీ ఫౌండేషన్

పర్యావరణం

ఆంధ్రా యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో వాడిన పెన్ డ్రాప్ బాక్స్ లు ఏర్పాటు చేసిన జేడీ ఫౌండేషన్

16-04-2026: ఈ రోజు ఈ రోజు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో పెన్ డ్రాప్ బాక్స్ లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లైబ్రేరియన్ ప్రొఫెసర్ ఆచార్య సీహిచ్ శ్రీనివాసరావు గారు సమక్షంలో మెయిన్ లైబ్రరీ, టెక్స్ట్ బుక్ రీడింగ్ రూమ్ తదితర ప్రాంతాల్లో పెన్ డ్రాప్ బాక్స్ లు ఏర్పాటు చేయడం జరిగింది. వాడేసిన ప్లాస్టిక్ పెన్నులు బహిరంగ ప్రదేశాలలో పడివేయకుండా డ్రాప్ బాక్స్ లలో వేయాలని విద్యార్థులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సూపరిండెంట్ శ్రీ హరి కృష్ణ గారు, లైబ్రరీ అసిస్టెన్స్ ప్రసాద్ రెడ్డి గారు, సుబ్రమణ్యం గారు, ఎమ్.శ్రీనివాస్ గారు, హైమవతి గారు, వై.వి. స్వామి గారు ఇతర సిబ్బంది మరియు జేడి గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణం

ఆంధ్రా యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో వాడిన పెన్ డ్రాప్ బాక్స్ లు ఏర్పాటు చేసిన జేడీ ఫౌండేషన్

ఆంధ్రా యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో పెన్ డ్రాప్ బాక్స్ లు ఏర్పాటు చేసిన జేడీ ఫౌండేషన్

విశాఖపట్నం,(దిఇన్వెస్టిగేషన్):జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో పెన్ డ్రాప్ బాక్స్ లను జేడీ ఫౌండేషన్ ఏర్పాటు చేసింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న లైబ్రేరియన్ ప్రొఫెసర్ ఆచార్య సిహెచ్ శ్రీనివాసరావు సమక్షంలో మెయిన్ లైబ్రరీ, టెక్స్ బుక్ రీడింగ్ రూమ్ తదితర ప్రాంతాల్లో పెన్ డ్రాప్ బాక్స్ లు ఏర్పాటు చేసారు. వాడేసిన ప్లాస్టిక్ పెన్నులు బహిరంగ ప్రదేశాలలో పడివేయకుండా డ్రాప్ బాక్స్ లలో వేయాలని విద్యార్థులకు సూచన చేశారు. ఈకార్యక్రమంలో లైబ్రరీ సూపరింటెండెంట్ హరి కృష్ణ, లైబ్రరీ అసిస్టెంట్ ప్రసాద్ రెడ్డి , సుబ్రమణ్యం, ఎమ్.శ్రీనివాస్, హైమవతి, వై.వి. స్వామి ఇతర సిబ్బంది , జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

PRG.NO.APTEL/25/A5332

భారత్ స్పందన

ఎడిటర్: కోట్ల శ్రీనివాస్
సెల్: 8333936819, 7013884229

విలేకరులు కావాలి

పర్యావరణ పరిరక్షణకు జేడీ ఫౌండేషన్ ముందడుగు

ఆంధ్రా యూనివర్సిటీలో 'పెన్ డ్రాప్ బాక్స్'ల ఏర్పాటు

ప్లాస్టిక్ పెన్నులను డ్రాప్ బాక్సుల్లోనే వేయాలి:విద్యార్థులకు లైబ్రేరియన్ ప్రొఫెసర్ సిహెచ్.శ్రీనివాసరావు పిలుపు

విశాఖపట్నం(భారత్ స్పందన) ఏప్రిల్ 16:జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో పెన్ డ్రాప్ బాక్స్ లు ఏర్పాటు చేయడం జరిగింది ఈకార్యక్రమంలో పాల్గొన్న లైబ్రేరియన్ ప్రొఫెసర్ ఆచార్య సిహెచ్ శ్రీనివాసరావు సమక్షంలో మెయిన్ లైబ్రరీ,టెక్స్ బుక్ రీడింగ్ రూమ్ తదితర ప్రాంతాల్లో పెన్ డ్రాప్ బాక్స్ లు ఏర్పాటు చేయడం జరిగింది వాడేసిన ప్లాస్టిక్ పెన్నులు బహిరంగ ప్రదేశాలలో పడివేయకుండా డ్రాప్ బాక్స్ లలో వేయాలని విద్యార్థులకు సూచన చేశారు ఈకార్యక్రమంలో లైబ్రరీ సూపరింటెండెంట్ శ్రీ హరి కృష్ణ లైబ్రరీ అసిస్టెంట్ ప్రసాద్ రెడ్డి, సుబ్రమణ్యం గారు, ఎమ్.శ్రీనివాస్, హైమవతి, వై.వి.స్వామి ఇతర సిబ్బంది ,జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణం

మొక్కలకు నీటి సంరక్షణ

17-04-2026

వేసవి ఈ రోజు స్థానిక చంద్రానగర్ సబ్-వే వద్ద వేసిన మొక్కలకు సంరక్షణ చర్యల్లో భాగంగా నీరు పోయడం జరిగింది.

ఏపుగా పెరుగుతున్న మొక్కలు

18-04-2026

2025 సెప్టెంబర్ లో ఆంధ్రా యూనివర్సిటీ లైబ్రరీ ప్రాంగణంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసిన మొక్కలు ఏపుగా పెరుగుతున్న దృశ్యం.

పర్యావరణం

ఫౌండేషన్ సభ్యులు తయారు చేసిన వాటర్ డ్రమ్

26-04-2026

ఈ రోజు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో వేసిన మొక్కలకు మండు వేసవి నేపద్యంలో నీరు అందించే క్రమంలో ప్రత్యేకంగా ఫౌండేషన్ సభ్యులు తయారు చేసిన వాటర్ డ్రమ్ లతో నీటిని అందివ్వడం జరిగింది.

విద్యాదానం

NMMS స్కాలర్షిప్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన జేడీ ఫౌండేషన్

16-04-2026: ఈ రోజు గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో డిసెంబర్ నెలలో జరిగిన నేషనల్ మీన్స్& మెరిట్ స్కాలర్షిప్ (NMMS) లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది, ఈ పరీక్షకు ట్యూటర్ ను జేడీ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం విధితమే. ఈ పోటీలో డి. తనుష్క, కే. పద్మిని, బి. ప్రణీతి, ఏ. శ్రీరాజన, కే. శర్వాణి, వై. అఖిల, ఆరుగురు విద్యార్థులు విజయం సాధించడం జరిగింది. ఈ రోజు వీరికి ప్రోత్సాహంగా చిరు కానుకలు అందించి ట్యూటర్ సురేష్ కుమార్ గార్ని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి స్వర్ణలత గారు మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్ మా పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో పాలంబడి, విత్తనబంతుల కార్యక్రమం, పెన్ డ్రాప్ బాక్స్ లు ఏర్పాటు, ఎడ్యుకేషన్ లో లైబ్రరీ, NMMS ట్యూటర్ ఏర్పాటు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వి వి లక్ష్మీనారాయణ గార్కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యాదానం

NMMS స్కాలర్షిప్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన జేడీ ఫౌండేషన్

మెరుగైన శిక్షణతో ఫలితాలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం బాలికోన్నత పాఠశాల లోని ఎన్ఎంఎంఎస్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు గోపాలపట్నం జేడీ ఫౌండేషన్ సొంత నిధులతో ట్యూటర్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఈ ఏడాది ఆరుగురి విద్యార్థినులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికయ్యారు. ఈ మేరకు ట్యూటర్ సురేశ్‌కుమార్‌ను స్థానిక పాఠశాలలో గురువారం సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వర్ణలత, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ట్యూటర్ సురేశ్‌ను, విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సాక్షి

ON HD

ఎన్ఎంఎంఎస్ సాధించిన విద్యార్థినులకు అభినందన

ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులతో జేడీ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు

సాక్షి క్లాసిఫైడ్స్

LOSS OF DOCUMENT

Adari Tarakeswari W/o (Late) Adari Sambasiva Rao, Residing at D.No. 38-30-272, Green Gardens, Near Punjab Hotel, Maripalem, Visakhapatnam - 530018. I have Lost the Original Sale Deed Bearing Doc.No. 3471/2007 while I was going to Punjab Hotel Junction to Kasna Shop on 10.04.2026. If Anybody finds please Contact: 91822 93193

CHANGE OF NAME

I, UMADEVI NEELI (New name) W/o Sudhakar Neeli, (previously called UMADEVI BUDALA (Old name)) resident of Door No. 10-11-4/1, 2nd Floor, Rishitha Mansion, TPT Colony, Opp.Sri Prakash Vidyaniketan School, Seethammadhara, PGT Colony Post, Visakhapatnam-530013, A.P. Now (Surgedly name from UMADEVI BUDALA (Old name)) to UMADEVI NEELI (New name). Hereafter I will be called as UMADEVI NEELI (New name) for all purpose.

CHANGE OF NAME

I, CHIPPALA SATTI BABU (New Name), Husband of CHIPPALA SRAVAN, (previously called CHIPPALA SATTI BUBU) (Old name) residing at D.No. 24-87-19/1 Sarath Nagar Colony, Kanithi Road, Gajuwaka, Visakhapatnam-530026, Andhra Pradesh, Now changed as per name

CHANGE OF NAME

I, JAIN REGNA SOHANLAL S/o. RAJENDRA JAIN, residing at D.No.38-38-1, Kanchan Nivas, Near Electrical Sub Station, Seethammadhara, P & T Colony, Visakhapatnam-13.

భారత్ స్పందన

PRGI.NO.APTEL/2014/332

ఎడిటర్: కోళ్ల శ్రీనివాస్ సెల్: 8333936819, 7013884229

విలేకరులు కావాలి

మెరిట్ స్కాలర్ షిప్ విజేతలకు జేడీ ఫౌండేషన్ అభినందనలు

విద్యాదానం

ఫౌండేషన్ సహాయంతో చదివి పదవ తరగతి పూర్తి చేసిన స్వాతి

29-04-2026

మన ఫౌండేషన్ సభ్యులు చావలి అనిత గారు రిఫర్ చేసిన విద్యార్థిని మల్కాజ్‌గిరి, హైదరాబాద్ కి చెందిన ఎస్. స్వాతి 10వ తరగతి పెండింగి ఫీజుకు మన ఫౌండేషన్ ద్వారా గతంలో సాయం చేయడం జరిగింది. స్వాతి ఇప్పుడు 10వ తరగతి 467 మార్కులతో పాస్ అయింది. దీంతో వాళ్ల అమ్మ మరియు ఫౌండేషన్ సభ్యులు ఎంతో గర్వపడ్డారు. స్వాతి వాళ్ల అమ్మ ఇళ్లలో పని చేసుకుంటూ ఒక్కరే కూతుర్ని పెంచుతున్నారు. ఈ సందర్భంగా మార్కులు వచ్చిన విషయం పంచుకుంటూ స్వాతి మరియు ఆమె తల్లి సునీత జె.డి. ఫౌండేషన్ కు మరియు చైర్మన్ శ్రీ జె.డి. లక్ష్మీనారాయణ గారికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది

TG 10వ తరగతి పరీక్షా ఫలితాలు 2026

Hall Ticket : 2621114735
Name : SAMPANGI SWATHI
District : MEDCHAL
Total : 467 (PASS)

10వ తరగతి ఫలితాల కోసం రాష్ట్రం way2news

SUBJECT	INT	EXT	MARKS	GRADE	RESULT
First Language	19	59	78	B1	P
Second...	19	66	85	A2	P
Third Language	20	66	86	A2	P
Mathematics	20	72	92	A1	P
Science	20	45	65	B2	P
Social Studies	20	41	61	B2	P

చిన్నారి స్వాతి కి స్కూల్ ఫీజు కు సహాయం.

వై.టి.9 న్యూస్ మల్కాజిగిరి జనవరి 31.స్వాతి టెన్త్ క్లాస్ స్టూడెంట్. సింగిల్ పేరెంట్ తల్లి కష్టపడి చదివిస్తున్నారు. స్కూల్ ఫీజ్ కట్టుకోవాలి డబ్బులు కోసం ఇబ్బంది పడుతుండటంతో వారి కష్టాన్ని స్వయంగా చూసిన సంఘ సేవకురాలు జి.డి.ఫౌండేషన్ కన్వీనర్ అనిత చావలి ,వి వి లక్ష్మీనారాయణ ఐ పి ఎస్ తో సంప్రదించి జాయిన్ ఫర్ డెలప్మెంట్ ఫౌండేషన్ ద్వారా 14,000 రూపాయల ఆర్థికసాయం చేయించారు.అనంతరం చిన్నారి స్వాతి

విలువలబడి

30-04-2026
జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుర్రాలపాలెంలో నిర్వహిస్తున్న విలువలబడిలో విలువలతో కూడిన విద్యను నేర్చుకుంటున్న రేపటి పౌరులు.

Vision.
The primary aim of bringing a change in the lives of the people with those who can contribute apart from identifying and committed towards possible development goals

Mission.
The precise goal in bringing together like-minded souls. connecting bright spots and recognize social initiatives. so that together we can make this world a better place .

FOR DONATION

SCAN & PAY WITH ANY UPI APP

TOGETHER WE CAN TRANSFORM

ALL DONATIONS TO JD FOUNDATION ARE EXEMPTED TAX UNDER 80G

Address.
201. Sravanthi Apartments
MLA Colony Road 12. Banjara Hills
Hyderabad 500034
Mobile. +91 95819 33369
Email. info@jdfoundation.in

JD Foundation Bank Account
Account No 918020069831801
AXIS BANK. MLA Colony
Hyderabad
IFSC Cod. UTIB0003774

/www.fb.com/jdfoundationhyd www.jdfoundation.in